Postal Regd. No. VSP-142/07-09

## ✶యేసుక్రీస్తు అందరికీ ప్రభువు

CHRISTAVANAADU Telugu Fortnightly
Circulated in Andhra Pradesh

17-108, SANJAY GANDHI COLONY, HANUMANTHAVAKA JUNCTION,
BEHIND DURGA TEMPLE, VISAKHAPATNAM - 40

RNI APTEL /2006/17980
e-mail : christavanaadu1@yahoo.co.in.


# క్రైస్తవనాడు

**ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక**

విశాఖపట్నం    సంపుటి : 1    సంచిక : 18    ఎడిటర్ : **వై. కనకరాజు**    2007 మే 1-15    పేజీలు : 8 వెల : రూ. 5/-

### ✶ యెహోవా (తండ్రియైన దేవుడు) మనకు న్యాయాధిపతి

సర్వలోక ప్రజలకు పరలోకమందున్న దేవుడే తండ్రియని పరిశుద్ధ గ్రంథమైన బైబిలు స్పష్టీకరిస్తుంది. కాబట్టి బైబిలు చదివి గ్రహించు క్రైస్తవులందరు తమ పొరుగువారిని ప్రేమిస్తారు. వారలా ప్రేమించుటకు కారణం దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను అను బైబిలు వాక్యమే ప్రేరణ. దేవుడు లోకంలోగల ఏదో ఒకజాతినో, కులాన్నో ప్రేమించెను అని వ్రాయబడలేదు బైబిల్లో. లోకాన్ని ప్రేమించినట్లు వ్రాయబడిందాన్ని బట్టి క్రైస్తవులు అందరిని ప్రేమిస్తూ, తమ ప్రేమను పంచుతూ ప్రభువును ప్రకటిస్తూ జీవించుటకే అధిక ప్రాధాన్యమిస్తారని గ్రహించవచ్చు. ఎందుకనగా దేవుడు క్రైస్తవులకేకాక, అందరికిని తండ్రియని, ఆయనకే పక్షపాతమును లేదని, అందరిని ఒకేలా ప్రేమించి ఆదరించేవాడని బైబిలు చెప్తుంది. ఆయన అందరికిని తండ్రి, పోషకుడే గాక సమదృష్టితో చూచే "న్యాయాధిపతి" అనియు లేఖనాలను (బైబిలునందు) ధ్యానిస్తే సుళువుగా అవగాహనమవుతుంది. సాధారణంగా లోకస్తులకు న్యాయాధిపతి అవసరం ఎప్పుడొస్తుంది? ఆయన అధికార మెట్టిది? అని మనమాలోచిస్తే మనలో ఒకరితో ఒకరికి వివాదమొస్తే అది తీర్చుటకు




**ప్రభువైన యేసుక్రీస్తును "న్యాయాధిపతి"గా వర్ణిస్తూ వ్రాయబడింది, చదివి మీ అభిప్రాయాలు తెలియజేయండి.**

న్యాయం చేకూర్చుటకు నిర్ణయింపబడి ఉన్న వ్యక్తినే న్యాయాధిపతిగా గుర్తిస్తాం. ఆయన తీర్చిన తీర్పును గౌరవిస్తాం. నచ్చకపోతే తరువాత అప్పీలుకు వెళ్తాం. అందునుబట్టి మనకున్న న్యాయాధిపతుల పరిమితులు రాజ్యాంగాలకు లోబడే ఉండాలి, ఉంటాయి. సర్వాధికారియైన దేవుడే న్యాయాధిపతిగా మనలను పాలించాలని కోరుకునే ధైర్యం ఎందరికుంటుంది. దేవునికి మరుగైనది ఏదియు ఉండదు. కనుక అబద్ధసాక్ష్యాలే ఉండవు. తప్పు చేసినవారు తప్పించుకొనే అవకాశమే ఉండదు. దేవుడు న్యాయాధిపతిగా తీర్పు మొదలుపెడితే లోకంలో శిక్ష పొందకుండా ఎవరైనా ఉంటారంటారా? ఉండరు. ఈ విషయంలో పరిశుద్ధ గ్రంథమైన బైబిలు వివరణేంటో చూద్దాము.

**✶ ఏ భేధమును లేదు, అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు.**

పై లేఖనం మనం ధ్యానిస్తే మనమందరమును పాపం చేయుట వలన దేవుని అనుగ్రహం పొందుటలేదని తెలుస్తుంది. మహిమను పొందుటలేదని వ్రాయబడిందాన్ని బట్టి దేవుని తీర్పును గ్రహించవచ్చు. మనం దేవుని మహిమను పొందక పోవుటనేది కూడా ఒక రకమైన తీర్పే. పాపం చేయకపోతే దేవుని తీర్పువలన మనకు

2లో...

## వేగంగా పోలవరం పనులు



మరో మూడేళ్లలో ఇందిరాసాగర్ ప్రాజెక్టు (పోలవరం) నిర్మాణం పూర్తిచేసి పశ్చిమగోదావరి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని, దశాబ్దాలుగా రూపుదిద్దుకుని ఎన్నో అడ్డంకులనెదుర్కొని సందిగ్ధంలో పడిన పోలవరం ప్రాజెక్టు పనులు ఎట్టకేలకు ప్రారంభంకానున్నాయని ముఖ్యమంత్రి డా॥ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రకటించారు.

పశ్చిమగోదావరి జిల్లా నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామంలో జరిగిన ప్రజాపథం కార్యక్రమంలో ఆయన

4లో...

## విశాఖకు రానున్న గ్రామీణాభివృద్ధి శాఖ బృందం: టీఆర్ఎస్



క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం: మహావిశాఖ నగరాభివృద్ధి లో భాగంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖకు చెందిన సీనియర్ అధికారుల బృందం ఈనెల 6,7 తేదీలలో విశాఖలో పర్యటించనున్నట్టు కేంద్ర గనుల శాఖ సహాయ మంత్రి టి.సుబ్బ రామిరెడ్డి ప్రకటించారు. జివిఎంసి అభివృద్ధికై అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ ప్రకటన చేశారు. విశాఖ అభివృద్ధికి అధ్యయనంతో పాటు, పెండింగ్ ప్రాజెక్టుల ఆర్థిక అవసరాలు, తదితర సమస్య లను కేంద్ర బృందం పరిశీలి స్తుంద న్నారు. విశాఖ నగరాభివృద్ధి కోసం మంజూరు కావాల్సిన నిధులపై ఢిల్లీలో ఆయా శాఖల ఉన్నతాధికారులతో చర్చిస్త న్నామని ఆయన తెలిపారు. పూరిళ్ల స్థానంలో పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి అవకాశా లను పరిశీలించాలని కలెక్టర్, కమిషనర్లను సుబ్బరామిరెడ్డి కోరారు.

ఆయా శాఖల ఉన్నతా ధికారులతో చర్చిస్తున్నామని ఆయన తెలిపారు. పూరిళ్ల స్థానంలో పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్, కమిషనర్లను సుబ్బరామిరెడ్డి కోరారు. దానికి కమిషనర్ మంత్రికి వివరాలు తెలియజే స్తూ ఆరు లక్షల మంది నిరు పేదలకు 20వేల ఇళ్లు నిర్మించాల్సివుందని, ఇప్పటికే 58వేల కుటుంబాలకు వివిధ పథకాల క్రింద ఇళ్లు నిర్మిస్తు న్నామని చెప్పారు. నగర ప్రజల దాహార్తిని దృష్టిలో ఉంచుకుని బోరుబావులు ఏర్పాటు చేయాలని సుబ్బరామిరెడ్డి సూచించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, వుడా వి.సి., శాసనసభ్యులు తదితర అధికార, అనధికార సభ్యులు పాల్గొన్నారు. ఇటీవల సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డా॥సుబ్బ రామిరెడ్డి మురికివాడల నిర్మూలన తో పాటు గ్రేటర్‌వి శాఖలో అభి వృద్ధి పనులు చేపట్టడానికి 2వేల కోట్ల రూపాయలు వ్యయపరచను న్నట్లు తెలిపారు. గ్రేటర్‌విశాఖ పరిధిలో 76వేల ఇళ్ల నిర్మాణం చేపట్ట నున్నట్లు ఆయన తెలిపారు. నగరంలో 501 మురికి వాడలున్నట్లు గుర్తించా మని, వీటి అభివృద్ధికి రూ.1486 కోట్లు ఖర్చవు తాయని అంచనాలు రూపొందించామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి డా॥వైఎస్ రాజశేఖర రెడ్డి జెఎన్ఎన్‌యు ఆర్ఎం నిధులు రూ.1250 కోట్లు మంజూరుకు ప్రతిపా దించారని, అర్బన్ డవలప్ మెంట్ విభాగంలో పెండింగ్ లో వున్న రూ.330 కోట్లు విడుదల కు కృషిచేస్తున్నామని ఆయన వివరించారు. డ్రైనేజీకి రూ.450 కోట్లు వెచ్చిస్తామని చెబుతూ గోపాలపట్నం ఫ్లైవోవర్‌ల నిర్మాణానికి రైల్వే నుంచి అన్ని అడ్డంకులు తొలగిపోయాయని ఆయన తెలిపారు.

## పాత్రికేయులు వ్యక్తిత్వ వికాసం పెంచుకోవాలి



**తిప్పల గురుమూర్తిరెడ్డి హితవు**

***విజెఎఫ్ కళ్యాణమండపం నిర్మిస్తే ఎమ్మెల్యే నిధుల నుండి రూ.10 లక్షల మంజూరుకు హామీ***

క్రైస్తనవాడు ప్రతినిధి, విశాఖపట్నం: పాత్రికేయులు వారి వృత్తినైపుణ్యం తోపాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంచు కోవాలని పెందుర్తి శాసనసభ్యు లు తిప్పల గురుమూర్తిరెడ్డి హితవు పలి కారు. విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో, విజెఎఫ్, ఐకాన్ స్పోకెన్ ఇంగ్లీషు సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన శిక్షణా తరగతులలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ విజెఎఫ్ కళ్యాణ మండపాన్ని నిర్మించదలచుకుంటే ఎమ్మెల్యే నిధుల నుండి పది లక్షల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా తాను వ్యక్తి గతంగా కూడా ఆర్థికసహాయం అంది స్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విజెఎఫ్ అధ్యక్ష కార్యదర్శులతో పాటు సీనియర్ జర్నలిస్టు ప్రభాకరశర్మ, ఐకాన్ స్పోకెన్ ఇంగ్లీషు డైరెక్టర్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ✶సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం

*(మొదటి పేజీ తరువాయి...)*

శిక్షావిధి కలుగదు. పాపం చేయకుండా ఉండుట నరులకు సాధ్యమా? అసాధ్యం. మానవులకు యేసు క్రీస్తునందలి విశ్వాసమే దేవుని తీర్పు పొందకుండుటకు శరణ్యమని బైబిలు చెప్తుంది. ఎందుకు యేసు క్రీస్తును విశ్వసించాలి అని ప్రశ్న కలిగితే ఆయన సర్వలోకం కొరకును తన పరిశుద్ధ రక్తం చిందించారు కాబట్టని బైబిలు స్పష్ట పరుస్తుంది.

**✶దేవుడిప్పటి కాలమందు తన నీతిని కనుపరచు నిమిత్తము, తాను నీతిమంతుడును యేసునందు విశ్వాసము గలవానిని నీతిమంతునిగా తీర్చువాడునై యుండుటకు ఆయన ఆలాగు చేసెను.**

దేవుడు యేసుక్రీస్తు రక్తమును బట్టి ఆయనయందు విశ్వాసముంచువారిని నీతిమంతులుగా తీర్చుచున్నాడని లేఖనాలు సాక్ష్యమిస్తున్నాయి. దేవుడు అందరకును దేవుడేయని ఎవరైననూ నమ్మవలసిందే.

**✶ దేవుడు యూదులకు మాత్రమే దేవుడా? అన్యజనులకు దేవుడు కాడా? అవును, అన్యజనులకును దేవుడే. దేవుడు ఒక్కడే గనుక...**

దేవుడు మనందరిని యేసుక్రీస్తు రక్తము వలన మాత్రమే నీతిమంతులుగా తీర్చుచున్నాడు. ఇది ఆయన మనకిచ్చిన ఉచిత కృప మాత్రమేనని గ్రహించుకుందాము.

**✶ ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనముద్వారా నిర్హేతుకముగా (ఉచితముగా) నీతిమంతులని తీర్చబడుచున్నారు. పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమి వలన ఉపేక్షించినందున ఆయన తన నీతిని కనుపరచవలెనని క్రీస్తుయేసు రక్తమునందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలు పరచెను.**

దేవుడు తాను న్యాయాధిపతిగా ఉంటూ మానవాతీతమైన కార్యాల యందు ఆయన కనుబర్చు న్యాయాన్ని గూర్చి మనం ఆలోచిస్తే ఆశ్చర్య చకితులం అవవలసిందే. నీతిమంతుల మీదను, అనీతిమంతుల మీదను ఆయన వర్షం ఒకలాగే కురిపిస్తున్నాడు. సూర్యుని వెలుగు అందరిపై ఒకలాగునే ఒక ప్రాంతమందు ఉంటుంది. అలా ఆయన అందర్నీ ఒకే విధంగా పోషిస్తున్నాడు. అత్యున్నత న్యాయాధిపతి లోకాలలో దేవుడే. ఆయన మొహమాటం లేని వాడు. పక్షపాతం లేని వాడు.



న్యాయాధిపతి

తారతమ్య భేధాలు లేని వాడు. లంచము పుచ్చుకొనని వాడు అని ఆయన గూర్చి బైబిలు ఎంతో శ్రేష్టంగా ఘనపరుస్తుంది. అంతటి అద్వితీయ దేవునికి అద్వితీయ కుమారునిగా ఈ లోకమందు జన్మించి, అనేకులచే నమ్మబడుచున్న యేసుక్రీస్తు కూడా తన తండ్రివలెనే న్యాయాధిపతియే సుమా! దేవునికి ఆపాదించబడిన ప్రతి అద్వితీయ లక్షణం మన ప్రభువైన యేసుక్రీస్తునందు పుష్కలంగా కనబడుతుంది. ఆయన ఇష్టపూర్వకంగా మన పాపాల కొరకు చిందించిన రక్తమే మనలను నీతిమంతులుగా తీరుస్తుందని బాగుగా ఎరిగినవారమే మనము. ఆ రక్తమే మనల్ని దేవుని చెంతకు నడిపిస్తుంది. ఆ విధంగా ఆయన మనకు న్యాయమే చేస్తున్నారు. అందునుబట్టి ఆయన న్యాయాన్ని తన ఆధీనంలో ఉంచుకొని న్యాయానికే అధిపతిగా ఉంటూ మనం నీతిమంతులుగా మారుటకు సహాయం చేస్తున్నారు. మనకెటువంటి శిక్ష మరణాంతరం ఉండకుండునట్లు ఈ లోకంలో దేవుని చిత్త ప్రకారం తన రక్తం చిందించి మనలను కాపాడుచున్న యేసుక్రీస్తును న్యాయాధిపతి అనుట బైబిలు చదివి గ్రహించువారికి ఆనందదాయకమే సుమా!

లోకంలో న్యాయాధిపతుల తీర్పు పొంది శిక్షింపబడిన వారు మంచిగా మారుతారని లేక మారుటకు అవకాశం ఉంటుందని నాలుగు గోడల మధ్యకు అనగా జైళ్ళకు పంపిస్తారు. సమాజంలో జీవించుటకు అవకాశం ఉండదు.

(వచ్చే సంచికలో....)

## కొత్తదనానికి ప్రాధాన్యం యిస్తున్న యువజర్నలిస్టులు : మీట్ దిప్రెస్‌లో పొత్తూరి

యువపాత్రికేయులు భాషలోను, వార్తా రచనలోను కొత్త ఒరవడులు కోసం ప్రాధాన్యం యిస్తున్నారని ప్రముఖ పాత్రికేయులు పొత్తూరి వెంకటేశ్వర రావు అన్నారు. విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్ దిప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అయితే యీ సందర్భంగా ఎతిక్స్ పాటించడంలో వారు విఫలమౌతున్నారని కొందరు వార్త లు రాయడానికి డబ్బులు అడుగు తున్నట్టు తెలుస్తోందని వీరి కారణంగా మొత్తం పాత్రికేయ వర్గానికే అపప్రధ వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ మాజీ ఛైర్మన్ పొత్తూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎప్పుడో రూపొందించిన జర్నలిజం కోర్సులలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం వుందని రీస్ట్రక్చర్డ్ జర్నలిజం కోర్సు ఏర్పా టుకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మ న్, ఒక కమిటీని ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. పాత్రికేయులపై దాడులను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో పేపర్ల సర్క్యు లేషన్ తక్కువగా వున్నా అవి ప్రజలపై ప్రభావం చూపేవని, యిప్పుడు సర్క్యులేషన్ పెరిగినా సమాజాన్ని ప్రభావితం చేయలేకపోతున్నాయని ఆయన అన్నారు.

కార్యక్రమంలో విజెఎఫ్ అధ్యక్ష కార్యదర్శులతో పాటు పలువురు పాత్రి కేయులు పాల్గొన్నారు.

## ఎల్సిన్ మృతి



రష్యా మాజీ అధ్యక్షుడు బోరిస్ ఎల్సిన్ ఏప్రిల్ 23న మృతిచెందారు. ఆయన వయసు 76 సంవత్సరాలు. సోవియట్ రష్యా కుప్పకూలిన అనంతరం ప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నికలలో రష్యా తొలి అధ్యక్షునిగా ఆయన చరిత్రలో కీర్తిప్రతిష్టలు అందుకున్నారు. సంస్కరణవాదిగా పేరు తెచ్చుకున్నా, ఆయన పరిపాలన సంక్షుభితమయమని అంటారు.

వశిష్ట యూనివర్సల్ మ్యారేజెస్

క్రైస్తవ వివాహ వేదిక

అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్స్ సంప్రదించండి





43-11-15, బాబూ టవర్స్, సుబ్బలక్ష్మి కళ్యాణమండపం దగ్గర,
రైల్వేన్యూకాలనీ, విశాఖపట్నం - 16
ఫోన్ : 9392608090, 9247827225
0891-6523090

| హెడ్ ఆఫీస్ హైదరాబాద్ | బ్రాంచ్ ఆఫీస్ వరంగల్ |
|---|---|
| 1-9-286/2, | 2-5-305/ ఐబిబి లేన్, |
| బస్టాప్ దగ్గర, | నక్కలగుట్ట, హనుమకొండ, |
| రామనగర్ గుండు, | వరంగల్-506001, |
| హైదరాబాద్-500044 | ఫోన్ : 0870-3209080 |
| ఫోన్ : 040-27074090, | 9394608090, |
| 9393608090, 9247802007 | 93463 57360 |

## క్రైస్తవనాడు ప్రథమ వార్షికోత్సవ ప్రత్యేకసంచికలోప్రకటనల ధరలు

| బ్లాక్ & వైట్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావు పేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 7,000/- | 4,000/- |
| మధ్య పేజీల్లో | 8,000/- | 4,500/- | 2,500/- |
| చివరి పేజీ | 12,000/- | 6,500/- | 3,500/- |

| కలర్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావు పేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 18,000/- | 10,000/- |
| మధ్య పేజీల్లో | 18,000/- | 10,500/- | 6,000/- |
| చివరి పేజీ | 24,000/- | 13,500/- | 9,000/- |

వివరాలకు
సెల్ నెం.9849134647, 9393121588, 9866113513

**మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి. 6 నెలలు లేక సంవత్సర కాంట్రాక్టుకు "ప్రత్యేక రిబేటుకై" ఎడిటర్‌ను సంప్రదించండి.**

**క్రైస్తవనాడు పాత పేపర్లు మిస్సయిన వారికి అపూర్వ అవకాశం !**

మొదటిసంచిక 2006 ఆగస్టు 20 నుండి 2007 జూన్ వరకు మొత్తం 20 క్రైస్తవనాడు పేపర్లు A-4 సైజ్ జెరాక్స్ కాపీలు అందమైన 'స్పైరల్ బైండింగు'తో లభించును. కావలసినవారు సంప్రదించండి. పోస్టేజీతో కలిపి రూ.400/- మాత్రమే. ఎం.ఓ. చేసి పొందండి.

**క్రైస్తవనాడు**
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

***కమిషన్‌పై మార్కెటింగ్ చేయుటకు ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించండి.***

***సెల్ : 98491 34647***

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :1 సంచిక : 18 మే 1-15, 2007

☆ ☆ ☆

పాఠకలోకానికి నమస్సులు. ప్రభువిచ్చిన కృపతో అనూహ్యంగా, అప్రతిహతంగా మున్ముందుకు దూసుకెళ్తున్న పత్రికగా 'క్రైస్తవనాడు' విరాజిల్లుతోంది. అందుకు దేవునికి స్తోత్రములు. తొలి వార్షిక ప్రత్యేక సంచిక ఆగస్టులో రాబోతుందని తెలిసి అనేక ప్రాంతాల నుండి మమ్మల్ని అభినందిస్తూ ప్రోత్సాహపరుస్తున్న వారిని బట్టి మేమెంతో సంతోషిస్తున్నాము. 'క్రైస్తవనాడు' ఇంతవరకు అవలంభిస్తున్న వరవడినే పాటిస్తూ మీరు కోరుకునే అనేక ఆశ్చర్యకర అంశాలు చర్చిస్తుంది.

బైబిలునందున్న అనేక సందేహాలు వాక్యానుసారంగా వివరించబడతాయి. కాబట్టి బైబిలునందు మీకున్న సందేహాలు తెలియజేసి తగు వివరణ పొందండి. ఆంధ్రా అంతటి నుండి మమ్ము ప్రోత్సహిస్తున్న క్రీస్తునందు ఘనులెందరో కలరు. వారి వారి ప్రార్థనలలో మమ్మును గుర్తుంచుకుంటున్నారని వినుట మా సంతోషాన్ని పరిపూర్ణం గావిస్తోంది. 'క్రైస్తవనాడు' వివరణలు మొదట కొంత బాధ కలిగించిననూ తరువాత వాటిలోనున్న యదార్థతను గుర్తించామని, అందును బట్టి ఎంతో ఆనందించామని, ఇప్పటికే ఎందరో సాక్ష్యం చెప్తున్నారు. వాక్యాన్ని వాక్యప్రకారంగా వివరించుటకే 'క్రైస్తవనాడు' అధిక ప్రాధాన్యతనిస్తుంది. పక్షపాతం లేకుండా విశ్లేషించుట 'క్రైస్తవనాడు' ప్రత్యేకతని దీన్ని కొనసాగించాలని క్రైస్తవ పండితులు,పెద్దలు ఆశీర్వదిస్తున్న విధానం మేమెన్నటికిని మరువలేము. ప్రత్యేక సంచికకు సమయం తక్కువగానే ఉంది కాబట్టి మీ సంఘాల, సంస్థల వివరణలు ఇచ్చుటలో జాప్యం చేయవద్దని మనవి చేస్తున్నాం. భారత ప్రభుత్వ ఆమోదం పొంది రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్‌పేపర్స్ ఫర్ ఇండియా (ఆర్ఎన్ఐ) సర్టిఫికెట్ పొందిన పత్రికలలో 'క్రైస్తవనాడు'ది ప్రత్యేక శైలి. 'క్రైస్తవనాడు' ప్రభువును బైబిలును ఘనపరుచు విధానం ఆంధ్రాలో మరే క్రైస్తవ పత్రికలలోనూ కానరాదని ఎందరో ఇస్తున్న సాక్ష్యాలే మమ్మల్ని బలపరుస్తున్నాయి. వారి నమ్మకాన్ని వమ్ము చేయమని మరొక్కమారు తెలియజేసుకుంటూ మన అందరిని బట్టి దేవునికి స్తోత్రములు తెలియజేయున్నాము.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

వై.కె.

క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 9849134647

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.

6

## భూమిని గూర్చి శాస్త్రవేత్తలు.....

భూమిమీద ప్రతిజీవం యొక్క మనుగడకు నీరు, గాలి ముఖ్యమైనవి. ఏ గ్రహంలోని లేని జీవాధారమైన వాయువు (గాలి) భూమిమీదే వుంది. వర్షం రూపంలో దేవుడు మనకు నీటిని దయ చేస్తున్నాడు. వర్షం కురవటానికి కూడా ఒక పద్ధతిని దేవుడు పెట్టారు. సూర్యుని వేడిగల కిరణాలు సముద్రం మీదపడి సముద్రం నుండి లేచిన ఆవిరి మేఘంగా మారి వర్షంగా కురుస్తుంది. భూమిమీద ప్రతియేటా మూడు కాలాలుగా వర్ణించబడింది. 1) వేసవికాలం 2) వర్షాకాలం 3) చలికాలం. వీటిని గూర్చి ఒకసారి ఆలోచిస్తే మనం నివసించటానికి భూమిని నిర్మించిన దేవుడు ఈ కాలాలను విభజించటం దేనికి? ఏదో ఒక కాలం సంవత్సరమంతట ఉంటే సరిపోతుంది కదా అని అనుకుంటే మరి దేవుడికి తెలియదా? దేవుడు మర్చిపోయారా? మర్చిపోవటం మానవునికి అలవాటు, దేవునికి కాదు. దేవుడు ఏదియు మర్చిపోడు. ఎందుకంటే దేవుడు భవిష్యత్తు ఎరిగినవాడు. సంవత్సరమంతటా ఎండకాస్తే మానవ మనుగడ నశిస్తుందనుటకు మనకెటువంటి సందేహమును ఉండదు. రెండు మూడు రోజులు ఎండ గట్టిగా కాస్తే వడదెబ్బకు, వడగాలులకు కొంతమంది చనిపోతున్నారు. కొంతమంది ఎండలకు తాళలేక ఇంటినుండి బయటకే రారు. రెండు, మూడు రోజుల ఎండకే ఇలా అయిపోతుంటే సంవత్సరమంతటా ఉంటే భూమిమీద జీవం అన్నదే నసిపోతుంది. వర్షాకాలం, చలికాలం కూడా అటువంటివే! వర్షానికి ఊరులు మునిగి పోవటం చలికి ఎంతో మంది చనిపోవటం నిరంతరం చూస్తుంటాం. ఎండాకాలం వస్తే వర్షాలు పడితే బాగుంటుందని, వర్షాకాలం వస్తే వెచ్చగా ఉంటే బాగుంటుందని, చలికాలం వస్తే ఎంత త్వరగా ఎండకాస్తే అంత బాగుంటుందని అనుకుంటాం. మరి దేనికీ ఇమడలేనని మనుషులు సంవత్సరాన్ని మూడు కాలాలుగా విభజించిన దేవుని జ్ఞానాన్ని, ఆయన మనపై చూపిన ప్రేమను గ్రహించుకొని బ్రతకవలసిన అవసరం గలవారే సుమా! ఎందుకంటే భూమిమీద జీవించే మనుష్యులకు ఏలోటూ లేకుండా చూసుకుంటున్న అద్వితీయ ప్రేమామయుడే దేవుడు. ఇది దేవుడు మనమీద చూపించిన ఉచిత కృపాసత్య సంపూర్ణ ప్రేమ. ఎన్ని తప్పులు చేసినా కూడా సహించి వర్షాలను కురిపిస్తున్నాడు.

## భూమిని గూర్చి దేవుని గ్రంథంలో.....

### బైబిల్ × సైన్స్

✶ **ఉదయ సాయంత్రముల ఉత్పత్తులను నీవు సంతోష భరితములుగా చేయుచున్నావు. నీవు భూమిని దర్శించి దాని తడుపుచున్నావు.**

పైవాక్యము బట్టి దేవునికి మనమీద ఉన్న ప్రేమ ఎట్టిదో మనకు అర్థం అవుతుంది. ఆయన భూమిని దర్శిస్తున్నారని తడుపుచున్నారని చెప్తున్నారు.

✶ **వర్షం కలుగునట్లుగా ఆయన మెరుపులు పుట్టించును. తన ధనాగారములలో నుండి గాలిని రావించును.**

వర్షం రావటానికి ముందు ఆయన మెరుపులు పుట్టిస్తున్నారు. మేఘాలు ఎంత దట్టంగా వచ్చినా మెరుపు పుట్టకపోతే వర్షం కురవదని మనకు తెలుసు. గాలిని ఆయన తన ధనాగారములలో నుండి రప్పిస్తున్నారు. మనం ఆ గాలిని ఎన్నో రకాలుగా కలుషితం చేస్తున్నాం. కలుషితం అయిన గాలిని పీల్చితే ఎవ్వరైనా చనిపోవాలి.


ఎంతో మంది ఆగాలిని పీలుస్తున్నా చనిపోవటం లేదు. ఎందుకంటే దేవుడు ఎప్పటికప్పుడు తన గాలిని మనకోసం పంపిస్తున్నారు.

✶ **భూదిగంతములనుండి ఆవిరి లేవ చేయువాడు ఆయనే వాన కురియునట్లు మెరుపు పుట్టించువాడు ఆయనే. తన నిధులలో నుండి గాలిని ఆయన బయలు వెళ్లజేయును.**

మనకు జీవనాధారంగా ఉన్న గాలి, నీరునే ఆయన తన శత్రువులను (మాట వినకపోయిన వారిని) నాశనం చేయుటకు ఉపయోగించుకుంటున్నారు. ఉదాహరణ నోవాహు జలప్రళయం. మరి జీవాన్ని ఇచ్చేవాటిని మనం జీవంగా వాడుకుంటామో లేక నాశన కారకంగా మలచుకుంటామో అది మన చేతులలో ఉంది.

- వై.ఎల్.రవిరాజు

# ఇస్రో ఘన విజయం



అంతరిక్షంలో భారత్ శాస్త్రవేత్తలు మరో అద్భుత విజయం సాధించారు. పిఎస్ ఎల్వి-సి 8 రాకెట్ ప్రయోగం ద్వారా ఈ ఘనత సాధించారు. తొలి కమర్షియల్‌శాటిలైట్ ఎజైల్‌ను కక్ష్యలో ప్రవేశపెట్టారు. ఇటలీకి చెందిన ఈ శాటిలైట్ బరువు 352 కిలోలు. శ్రీహరి కోటలోని సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రంలో సెకెండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ ప్రయోగం జరిగింది. రాకెట్ శాటిలైట్‌ను నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టడంతో అక్కడికి దగ్గరలో వున్న మిషన్ కంట్రోలు సెంటర్‌లో హర్షధ్వానాలు మిన్నుముట్టాయి. పూర్తిస్థాయి విజయం పట్ల ఇస్రో చైర్మన్ జి.మాధవన్‌నాయిర్ సంతృప్తి వ్యక్తంచేశారు. ఇటాలియన్ శాటిలైట్ ఎజైల్ ఇటలీ దేశ అంతరిక్ష సంస్థకు చెందిన ఎక్స్‌రే, గామా కిరణాల సాయంతో ఖగోళ పరిశోధనకు ఉద్దేశించబడింది.

# నెరవేర్చగలమా ?

- సైమన్ డేనీ

1. ఈనాటి దేవుని సేవకులు ఆనాటి బాప్తిస్మమిచ్చే యోహాను వలె, ఆ ప్రసంగమే, అలాగే చేయడం నేర్చుకోవాలి.
2. చెక్కముక్కకు నునుపు (మెరుపు, నున్నదనం) రావాలంటే గరుక్కాగితంతో రుద్దాలి. బాధగానే ఉంటుంది మరి.
3. పది రూపాయల్లో దశంభాగం ఇస్తావు గానీ, 5000 రూపాయల్లో ఇవ్వగలవా? ఇవ్వలేవు, ఇవ్వవు. అందుకే నీ జీతం నీ జీవితానికి ఎప్పుడూ సరిపోదు.
4. చిరిగిపోయిన బ్రతుకుని దేవుని ప్రేమ అనే జిగురుతో అతికించుకో.
5. జీవితం జూదమైతే - అది ఆడే తీరు బైబిల్లోనే ఉంది - జాగ్రత్తగా చదువుకో.
6. కొండమీద కోతిగాదు, ఇంకాపైనున్న దేవుడే దిగివస్తాడు - నీవు ప్రార్థన చేస్తే (ఉదాహరణ అబ్రహాము).
7. మీ సంఘసేవలో మీరు మూలరాయిగా వున్నారా? లేక అడ్డుబండగా వున్నారా?
8. ఒకరోజులో దశమభాగం 2 గంటల 24 నిముషాలు నీవు దేవునికిస్తున్నావా? దొంగిలిస్తున్నావా? ఏంచేసినా ఫలితం అనుభవిస్తావు.
9. దేవుని సేవకుడా, క్రైస్తవ విశ్వాసీ - నీ బ్రతుకే ఒక పెద్ద ప్రసంగం- త్వరగా సిద్ధపడు.

# వేగంగా పోలవరం పనులు

(1వ పేజీ తరువాయి...)

పాల్గొని ప్రసంగించారు. ఇందిరాసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కాకుండా కొన్ని దుష్టశక్తులు నేటివరకు అడ్డుకున్నప్పటికీ సుప్రీంకోర్టు వారికి తగిన బుద్ధి చెప్పిందన్నారు. కోర్టు పూర్తిస్థాయి అనుమతి ఇచ్చినందున ఈ పనులు తిరిగి ప్రారంభిస్తున్నామని రాజశేఖరరెడ్డి చెప్పారు. ఎర్రకాల్వ ద్వారా 50వేల ఎకరాలకు సంబంధించి ప్రతి ఎకరానికి సాగునీరు అందించే పనులు వేగవంతం చేస్తామన్నారు. తాడిపూడి ఎత్తిపోతల పథకాన్ని శరవేగంతో పూర్తిచేసి ఈ ఏడాదిలోనే రైతుకు సాగునీరు అందిస్తామని ఆయన చెప్పారు. ఈ సభకు ఉంగుటూరు శాసనసభ్యులు వట్టి వసంత్‌కుమార్ అధ్యక్షత వహించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ, ఏలూరు ఎంపి కావూరి సాంబశివరావు, జిల్లా కలెక్టర్ లవ్ అగర్వాల్, జిల్లాలోని ఇతర శాసనసభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయిన అనంతరం జలయజ్ఞం ప్రకటన జారీ అయిన తరువాత నీటిపారుదల పథకాలలో పోలవరం ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యతనిచ్చి నిర్మాణం పనులను గతంలో ప్రారంభించారు. గత ఏడాదిన్నర క్రితం పోలవరం ప్రాజెక్టు పనులను మూడు విభాగాలుగా విభజించి, కుడికాలువ, ఎడమ కాలువ, హెడ్ వర్క్స్, కాంట్రాక్టు పనులను నిర్ధారించారు. కుడికాలువ నిర్మాణం కోసం కాంట్రాక్టర్లతో రూ.1773 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో కాంట్రాక్టు ఒప్పందాన్ని ప్రభుత్వం కుదుర్చుకుంది. అదేవిధంగా హెడ్‌వర్క్స్ పనుల అగ్రిమెంటు విలువ రెండువేల కోట్లు. ఎడమ కాలువ ఎగ్రిమెంటు విలువ సుమారు 1583 కోట్ల రూపాయలు. 2006-07 సంవత్సరంలో పోలవరం ప్రాజెక్టు వార్షిక బడ్జెట్ 675 కోట్ల రూపాయలు. గత ఏడాది ఏప్రిల్ నుంచి 2007 ఫిబ్రవరి వరకు ఈ ప్రాజెక్టు కోసం 324 కోట్ల రూపాయలు ఖర్చయ్యాయి. నిర్మాణం పనుల పేరిట కాకుండా భూసేకరణ వంటి కీలకాంశాలపై ప్రభుత్వం నిధులను వెచ్చించింది.


## మీ ప్రకటనలు క్రైస్తవనాడు ద్వారా ఆంధ్రా అంతటా తెలుస్తాయని గమనించండి

*మీ సంఘాలలో చేయు సువార్త, సేవాకార్యక్రమాల వివరాలు మాకు పంపి, 'క్రైస్తవనాడు'ద్వారా అందరికీ తెలియునట్లు ప్రకటించండి. మరనేకులు అలా చేయుటకు పురిగొల్పువారిలో మీరు పాలివారవండి.*

**ఫోన్ : 9849134647, 9393121588, 9866113513**


# క్రీస్తు యేసునందు నూతన సృష్టి



**పాతవి గతించెను- ఇదిగో క్రొత్తవాయెను (2 కొరి.5:17)**

**కూషు దేశస్తుడు తన చర్మమును మార్చుకొనగలడా?**

**చిరుతపులితనమచ్చలనుమార్చుకొనగలదా?(యిర్మీయా13:23)**

ప్రియమైన 'క్రైస్తవనాడు' పాఠకులకు క్రీస్తు యేసు ప్రశస్త నామమున వందనములు.యూదుల అధికారియైన నికోదేమను పరిసయ్యుడు ఒక రాత్రియందు ప్రభువైన యేసుక్రీస్తు దగ్గరకు వచ్చి బోధకుడా నీవు దేవుని యొద్ద నుండి వచ్చిన బోధకుడవు. దేవుడు నీకు తోడైయున్నాడు. అందువల్ల నీవు చేయు సూచిక క్రియలను ఎవరూ చేయలేరు అని చెప్పెను. అందుకు యేసు అతనితో ఒకడు క్రొత్తగా జన్మించితేనే కానీ అతడు దేవుని రాజ్యమును చూడలేడు. దేవుని రాజ్యములో ప్రవేశింపలేడు అని సెలవిచ్చెను. బైబిల్‌నందు నూతన సృష్టి, క్రొత్తజన్మ, నూతన హృదయం, నూతన స్వభావం, నూతన ఆత్మ, నూతన మనస్సు అను వాక్యములు వ్రాయబడి వున్నవి. గనుక నీవు నేను నూతన సృష్టిగా చేయబడవలెనని కోరుకోవాలి. ఆశించాలి. మనమందరము పాపములో పుట్టినవారము, పాపములోనే నా తల్లి నన్ను గర్భమున ధరించెను (కీర్త 51:5) అని బైబిల్‌నందు చెప్పబడినట్లుగా, మన పాత జీవితము పాపముతో, చీకటితో, అజ్ఞానముతో నిండియున్నది. మన పాత హృదయము రాతిగుండెతో పోల్చబడినది. మన పాత హృదయము అన్నిటికంటే మోసకరమైనది, అది ఘోరమయిన వ్యాధి కలిగినదని చెప్పబడింది (యిర్మీ 17:9) ఇటువంటి పాప హృదయము, పాత జీవితము, శపితమైన పాత మనస్సు మార్పు చెందాలి. నూతనముగా చేయబడాలి లేనియెడల ప్రభువుతో సహవాసంగానీ ప్రభువు వాగ్దానము చేసిన పరలోక రాజ్యమును గానీ నీవు చూడలేవు, ప్రవేశింపలేవు. ఇట్టి పాత సృష్టి నుండి ఎవరు నిన్ను నూతన సృష్టిగా చేయగలరు. మన ప్రభువైన యేసు ఒక్కడే. ఈ సంగతి నీవు గ్రహించావా?

ఇక్కడ ఒక ముఖ్యమయిన పాఠము నేర్చుకోవాలి. యిర్మీయా అనే ప్రవక్త ద్వారా దేవుడు తన ప్రజలకు ఈ ప్రశ్నలు వేయుచున్నాడు. కూషు దేశస్తుడు తన చర్మమును మార్చుకొనగలడా? చిరుతపులి తన మచ్చలను మార్చుకొనగలదా (యిర్మీ 13:23) నీగ్రో దేశస్తుడు తన నల్లటి చర్మమును మార్చుకొనలేడు. చిరుతపులి తన మచ్చలను మార్చుకొనలేదు. కారణం జన్మతో వచ్చిన నల్లరంగు, నల్లమచ్చలు మార్చబడవు. ఆలాగే పాపి అయిన నీవు, నిన్ను నీవు మార్చుకొనలేవు. నీవు చేయు నీతి క్రియలు దేవుని దృష్టిలో మురికిగుడ్డలుగా పోల్చబడినవి (యెష 64:6) కీడు చేయు నీవు మేలు చేయుట వల్లపడదు. మరి మన జీవితాలు నశించుకుపోవలసిందేనా? కాదు మన దేవుడు ప్రేమాస్వరూపి. ఎవరు నశించుట ఆయనకు ఇష్టము లేదు. కాబట్టి తన ప్రియ కుమారుడైన యేసు ప్రభువును ఈ లోకమునకు రక్షకునిగా పంపెను. ఎవడయినను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి. ఈ వాగ్దానములను నమ్మి యేసు ప్రభువును దేవునిగా, రక్షకునిగా, విమోచకునిగా అంగీకరించు. యేసును నీ హృదయములో చేర్చుకో, నీ పాపములను కన్నీటితో ఒప్పుకొని విడిచిపెట్టు. అప్పుడు ప్రభువు నీ పాపములన్నింటినీ, ఆయన చిందించిన రక్తములో కడిగి క్షమించి (1యోహాను 1:7) నిన్ను నూతన సృష్టిగా చేయును. నీ పాత బ్రతుకును మార్చును. క్రొత్త జన్మ అనుభవము నీకిచ్చును.

క్రీస్తు యేసులోనే నూతన హృదయం, నూతన మనస్సు, నూతన జన్మ నీవు పొందగలవు. సోదరుడా! సోదరీ నీవు నూతన సృష్టిగా తీర్చబడితివా? నిన్ను నీవు ఈ నూతన జీవితములోకి మార్చుకొనలేవని గ్రహించు. క్రీస్తు యేసును కోరుకొని నీ జీవితమును ఆయనకు అప్పగించు. నూతన సృష్టి అనుభవము అభిషేకము పొందవలసినదిగా నిన్ను బతిమాలుచున్నాను. ప్రభువు నిన్ను దర్శించి, రక్షించును గాక! ఆమెన్!!

- గండి సామ్యూల్‌జాన్


## మీ ప్రకటనలు క్రైస్తవనాడు ద్వారా ఆంధ్రా అంతటా తెలుస్తాయని గమనించండి

**మీ సంఘం/సంస్థ కోసం 'క్రైస్తవనాడు'లో పేజీ, అరపేజీ, పావుపేజీ ప్రకటనల కాంట్రాక్టు కొరకు సంప్రదించండి. కాంట్రాక్టు ఆరు నెలలు/ ఆ పైబడినదై ఉండాలి.**

<u>సంప్రదించండి! బలపరచండి!!</u>

ఆసక్తిగల వారు 'క్రైస్తవనాడు'లో ఒక పేజీకి సరిపోయే ప్రకటనలు తీసుకువచ్చి తగిన ఆదాయం పొందండి.

**శుభాకాంక్షలు:**

పుట్టినరోజు, పెళ్లిరోజు, పండుగరోజులు, శుభవార్తలు మొదలగునవి కేవలం రూ. 600లకే మీ క్రైస్తవనాడులో ప్రకటించండి! ఆరు నెలల పాటు పత్రిక ఉచితం. ప్రకటించుకునే అవకాశం మూడుసార్లు (పై వాటిలో ఏవైనా సరే)

**<u>క్లుప్త ప్రకటనలు:</u>**

పోస్టుకార్డు మీద ఒకవైపు రాసి పంపించే ఏ ప్రకటనైనా క్రైస్తవనాడులో రూ. 300లకే ప్రచురిస్తాం.

**ఫోన్ : 9849134647, 9393121588, 9866113513**


## టి.వి. లో క్రైస్తవ ప్రసంగాలు

**ఆదివారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో పి. సతీష్ కుమార్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**సోమవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఆర్. సింగ్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో పి. జోషి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**మంగళవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జోయల్ జశ్వంత్ గుమ్మడి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో యు.సోలోమోను ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జాషువా డాన్యియల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
తేజ టి.విలో టి.డి. ప్రసన్న కుమార్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**బుధవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాన్ లాజసర్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో సుదర్శన్ పి.జ్యోతి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జోసెఫ్ కిషోర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**గురువారం :**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. ఎస్తేర్ రాణి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో క్రీస్తుజ్యోతి ఆశ్రమం (ఆర్.సి.ఎం) ఉదయం 6.00 నుంచి 6.30 గంటల వరకు
మా-టి.విలో పి.జె. స్టేఫిన్‌పాల్ ఉదయం 6.30 నుంచి 7.00 గంటల వరకు
తేజ టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**శుక్రవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

**శనివారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. మోషేష్ చౌదరి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో దైవవాక్కి (ముత్తంగి) ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో యజ్ఞమూర్తి వేణుగోపాల్ ఉదయం 6-30 నుంచి 7గంటల వరకు
తేజ టి.విలో జి. శామ్యూల్ ఉదయం 6 నుంచి 6-30 వరకు
తేజ టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
విస్సా చానల్‌లో 7.00 నుండి 7.30 వరకు పి.జె.స్టీఫెన్ పాల్ 'దైవసన్నిధి'
ఈ-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు



# చాకిరేవు



- ఎడిటర్

## అనేక ప్రాంత క్రైస్తవుల అభిప్రాయాలను సమీక్షిస్తూ వ్రాయబడుచున్న ప్రత్యేక కథనం... 5

# సంఘాలలో...కూటములలో... కాపరుల విశ్వాసుల బాధ్యత

సంఘాలలో బోధ ఒకే విధంగా ఉంటే విశ్వాసులకెందుకీ అవస్థ? విశ్వాసుల మది అనేక ప్రశ్నల పరంపరలతో నిండుకుని ఉంటుందని వారే విన్నవిస్తున్నారు. ఒక సంఘకాపరి వాక్యం బోధించుటకు ముందు ఐదుపాటలు పాడాలంటాడు. మరింకొకరేమో మూడు పాటలంటారు. ఒకరు కానుకలు డిబ్బీలో వేయాలంటారు. ఇంకొకరు కవర్లలో పెట్టాలంటారు. ప్రభు సంస్కారం ఒకరు ప్రతివారం ఇస్తారు. ఇంకొకరు నెలకోసారి ఇస్తారు. కొన్నిచోట్ల సంవత్సరానికొకసారి ఇస్తారట! అలాగే ఒకరు సంగీతం ఉండరాదంటారు. ఇంకొకడు సంగీతం లేనిదే ఆనందమే ముంటుందని ప్రశ్నిస్తాడు. ఒకచోట ఆత్మ దిగుతుందంటారు. ఇంకొకచోట ఆత్మరా దంటారు. ఒకచోట వాక్యం రెండుసార్లు చెప్తారు. ఇంకొకచోట వాక్యాన్ని చివరకు నెట్టేసి సమయం లేనందున క్లుప్తంగా ముగించుకుందామని చెప్తుంటారు. ఒకరు గృహాలలో ఏడువారాలు ప్రార్థనలు పెట్టాలని నేర్పుతారు. ఒకవారంలో దేవుడు వారి కోరిక తీర్చ సమర్థుడు కాడని అనుమానమేమో! ఇలా అడిగితే సువార్త ప్రకటింపబడాలని ఏడువారాలంటామని

### సాల్వేషన్ ఆర్మీ సంఘం

సువార్తపై ప్రేమ కనబర్చునట్లు మాట్లాడ తారు. అలాంటప్పుడు ఏడువారాలు తమ ఇంట్లో గృహకూటమి జరిపిన విశ్వాసి మిగిలినవారాలు జరుపలేడా? ప్రభువు జరపించుకోలేరా? ఆలోచించండి! ఒకరు శనివారం ఆరాధనంటారు. ఇంకొకరు ఆదివారం ఆరాధనంటారు. వారు వీరు ఎదురైతే ఎవరికి ఎవరూ తగ్గించుకోని వాదోపవాదాలతో దేవుని సమయం వ్యర్థపరుస్తారు. ఇంకొకరైతే యెహోవా సాక్ష్యులంటారు. వారి చేతిలోనూ అదే బైబిలుంటుంది. మరొకరైతే పరిశుద్ధాత్మ అంటూ ఒకటే గెంతులు.... చూచువారికి వింతగా కనబడునట్లు. ఒకే బైబిలు కలిగివున్న మనందరిలో ఇన్నిరకాల 'పద్ధతులెలా' వచ్చాయని ఆలోచిస్తే సంఘాలలో సాతానుతంత్రాలకు పడిపోయినవారే అనేకులున్నట్లు తెలుస్తుంది.

సాతాను తంత్రాలను ఎరగాలంటే ఎదిరించాలంటే **"దేవుని వాక్యం మనలో ఉండాలి, నిండాలి''.** ఎంతమంది

### మెథడిస్ట్ సంఘం

సంఘాలలో బైబిలును భయభక్తులతో నేర్చుకుంటున్నారు. మరెంతమంది బైబిలు యొక్క ఔన్నత్యాన్ని లోకానికి చాటుటకు బయలు వెళ్ళుచున్నారు. ఆలోచించండి. సాతాను తంత్రాలను ఎదిరించుటకు దేవుడిచ్చిన ఒకే ఒక ఆయుధం వాక్యమే! యేసుక్రీస్తు సాతాన్ని వాక్యంతో ఎదిరించి గెలిచినట్లు మనం సువార్తలో మొదటి భాగాల్లోనే చదువుతున్నాం. వెంటనే మర్చిపోయే వారిగానే అనేకులుంటున్నారని తెలుస్తుంది. సాతాను తంత్రాల్ని వాక్యంతో గెలవాలని యేసుక్రీస్తు మనకు మాదిరి చూపిస్తే దాన్ని మరచి రకరకాలుగా గెలుచుటకు ప్రయత్నిస్తుంటారు, ఓడిపోతుంటారు.

ప్రియులారా! వాక్యానికున్న విశిష్టతనెరిగి వాక్యాన్ని సంపూర్ణంగా నేర్చుకొనుటకు ఇష్టపడదాం. వాక్యమే శరీరధారియైన యేసుక్రీస్తు అని ఎప్పుడును మరువకండి. ఆయనే వాక్యం. ఆ వాక్యమే మనలో నిండితే మనకు లోటేముంటుంది. కుమారుడైన క్రీస్తే వాక్యమై మనలో ఉండి నడిపిస్తే తండ్రియైన

### బ్రదరన్ మిషన్

దేవుడును మనలోనే ఉండి సంచరిస్తారని బైబిలు స్పష్టీకరిస్తుంది. అందువల్ల సంఘాలలో మనుష్యులు పారంపర్యాచారంగా ప్రవేశపెట్టిన ఏ సిద్ధాంతమైన దేవుని కట్టడల ముందు నిలువలేదని గ్రహించుకోండి. దేవుని ఎదుట మనం భయభక్తులు కలిగివుండాలని గుర్తెరగండి. మన పద్ధతులు వాడుకొనుట మట్టుకు తరిగిపోయి మారుతుంటాయి. దేవుని కట్టడలు మారవు. మనమే దేవునికి అనుకూలంగా మారి ఆయనను ఘనపరచాలి. మన తాతలు తండ్రులు చెప్పారు కదాని ఆ పద్ధతులే పట్టుకుని వ్యర్థంగా ప్రభువుని ఆరాధించ రాదు. మానవులేర్పరచుకున్న పద్ధతులను గూర్చి దేవుడేమంటున్నారో ఓసారి చూద్దాం.

✶ **వారు నా (దేవుని) యెడల చూపు భయభక్తులు మానవుల విధులను బట్టి వారు నేర్చుకొనినవి"**

వాటిని కనీసం మన తరమైన బైబిలుకు అనుకూలంగా వున్నవా? లేవా అని పరిశోధించబద్ధులమైయున్నాము. బైబిలుకు

### ఇన్‌ఫేంట్ జీసస్ సంఘం

అనుకూలంగా వున్న ఏ పద్ధతైనను ఆచరించతగినదే! వ్యతిరేకం గా అనిపిస్తే మార్చుకోవాలి. లేకపోతే దేవుని ఉగ్రతను మీకు మీరే సమ కూర్చుకొను వారగుదురేమో జాగ్రత్త పడండి. ముందుముందు అలా పద్ధతులేర్పరచి బోధించేశాము, కావున వాటినే పాటిద్దాము. మారిస్తే విశ్వాసుల యొద్దను, ఇతరుల యొద్దను చులకన అయిపోతాము అనే భావన మీలో రానీయకండి. ప్రభువు ఎదుట తగ్గింపు స్వభావమే గొప్పదిసుమా! అట్టిమనసు ప్రభువు తన ఎదుట దీనమనస్కులైన వారందరికిని దయ చేయుటకు సిద్ధమే మరి మీమీ సిద్ధాంతాలను వదిలి ప్రభువును ఘనపరుచుటకును, బైబిలుకు అనుకూలంగా ఉండుటకును సిద్ధమేనా? సిద్ధమైతేనే మంచిది. దైవాశీర్వాదానికి నోచుకుంటుంది.

(సంఘాలు, వాటి సిద్ధాంతాలపై మీకున్న అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నాం)

## తెలుసుకుందాం!

- ❖ భూమికి గల ఏకైక ఉపగ్రహం చంద్రుడు.
- ❖ శని గ్రహానికి 21 ఉపగ్రహాలు ఉన్నాయని చెప్తారు.
- ❖ రెండవ అతి పెద్ద గ్రహం శనిగ్రహం.
- ❖ ప్రతి గ్రహానికి రెండు రకాల చలనాలుంటాయి. అవి భ్రమణం, పరిభ్రమణం.
- ❖ గ్రహం తన చుట్టూ తాను తిరగడాన్ని ఆత్మభ్రమణం లేదా భ్రమణం అంటారు.
- ❖ భూమి ఆత్మభ్రమణ చలనం వలన రాత్రి పగలులు ఏర్పడుతున్నాయి.
- ❖ ప్రస్తుతానికి 88 నక్షత్ర మండలాలను గుర్తించారు.
- ❖ మనం మామూలుగా ఏ సాధనం లేకుండా సుమారు మూడువేల నక్షత్రాలను చూడగలము.
- ❖ ప్రాణులు ఉండటానికి కావాల్సిన వాతావరణ పరిస్థితులు గల గ్రహం 'భూమి'
- ❖ వలయాలు గల అందమైన గ్రహం 'శనిగ్రహం'
- ❖ ఆస్టరాయిడ్స్ పెద్ద గ్రహం పేలిపోవడం వలన ఏర్పడి ఉంటాయని భావిస్తున్నారు.
- ❖ హేలీ తోకచుక్క ఇటీవల 1986 సంవత్సరంలో కనిపించింది.
- ❖ గాలిలో ఎగిరే పక్షికి స్థితిశక్తి, గతిశక్తి ఉంటుంది.
- ❖ చంద్రుని చలనాన్ని పరిశీలించిన శాస్త్రవేత్త ఐజక్‌న్యూటన్.
- ❖ సూర్యునికి, భూమికి మధ్య గల దూరాన్ని ఒక ఖగోళ ప్రమాణం అస్ట్రనామికల్ యూనిట్ అంటారు.
- ❖ భారతదేశంలో లోహయుగానికి సంబంధించిన మొదటి నాగరికత సింధూనాగరికత.
- ❖ నిప్పును మానవుడు కొత్తరాతియుగంలో కనుగొన్నాడు.
- ❖ తెలుగుభాష 'ద్రావిడం' నుంచి పుట్టింది.
- ❖ అలెగ్జాండర్ భారతదేశంపైకి క్రీ॥పూ॥ 327లో దండెత్తి వచ్చాడు.
- ❖ ఇరాక్ పూర్వనామం పర్షియా.
- ❖ పర్షియా చక్రవర్తి మొదటి డేరియస్ 'క్రీ॥పూ॥516'లో భారతదేశంపై దండెత్తాడు.
- ❖ సింధులోయ నాగరికతను క్రీ॥శ॥ 1922లో కనుగొన్నారు.
- ❖ బాబిలోన్‌లో అలెగ్జాండర్ మరణించాడు.
- ❖ భూమి మీద తొలిసారిగా ప్రాణి ఆవిర్భవించింది సుమారు 3.5 బిలియన్ సంవత్సరాల పూర్వం.
- ❖ మానవుల్లోని మొత్తం కండరాల సంఖ్య 639.
- ❖ దక్షిణ అమెరికాను పక్షిఖండంగా పిలుస్తారు.
- ❖ ఎడారుల్లో అక్కడక్కడ కనిపించే నీటిబుగ్గలను ఒయాసిస్‌లు అని పిలుస్తారు.
- ❖ మహాసముద్రాల్లో కెల్లా అతిపెద్దది, లోతైనది పసిఫిక్ మహాసముద్రం.
- ❖ పసిఫిక్ మహాసముద్రాన్ని రింగ్ ఆఫ్ ఫైర్ అని పిలుస్తారు.
- ❖ అట్లాంటిక్ మహాసముద్రం 'ఎస్' ఆకారంలో విస్తరించివుంది.
- ❖ త్రిభుజాకారంలో ఉన్న మహాసముద్రం పసిఫిక్ మహాసముద్రం.
- ❖ వాతావరణంలో అధికంగా ఉండే వాయువు నైట్రోజన్.
- ❖ ఇద్దరు మనుష్యులు చంద్రుని మీద మాట్లాడుకుంటుంటే ఒకరికొకరికి అసలు వినిపించదు.
- ❖ ఎలక్ట్రిక్ బల్బులోని వాయువు నియాన్.
- ❖ రైల్వే బడ్జెట్- సాధారణ బడ్జెట్ వేరువేరుగా ఆమోదించడం 1921లో మొదలైంది.

- సేకరణ : **వైఎల్ రవిరాజు**

# తిరుగుట - బ్రతుకుట

- మాదం భాస్కర్, కడప

**దేవునివైపు తిరిగితే ఏమిటి మేలు?**

మీరు నా తట్టు తిరిగిన యెడల నేను మీ తట్టు తిరుగుదును అని జెకర్యా 1:2 వచనంలో దేవుడు తెలియజేస్తున్నాడు. మనుషుల తట్టు తిరిగేది ఎవరో తెలుసా? సైన్యములకధిపతియగు యెహోవా, సర్వసృష్టికర్త, సర్వమానవాళి రక్షణకర్త. నామములన్నిటికంటే ఉన్నతమైన నామంగల యేసుక్రీస్తు సకల దేవతలు సాగిలపడి నమస్కరించు పూజార్హుడు.

**ఆయన వైపు తిరిగితే జాలి చూపును :-**

ఆయన వైపు తిరిగిన వారిపై జాలిపడు దేవుడు. తన జాలి మనుషులపై

నిత్యముండాలనేది ఆయన ప్రేమ సంకల్పమైయున్నది. దేవుని జాలి మనుషులపై లేకుంటే అట్టివారి జీవితాలు ఎంతో దయనీయంగా, హీనంగా ఉంటాయి. అవి జాలినొందని లోరూహామా వలె ఉంటాయి. జాలినొందని మనుషులు శాపములో నలిగి నశించిపోయే ప్రమాదమెంతైనా ఉన్నది. అలాంటి స్థితి తప్పించి ఆయన కృపకు పాత్రులమవ్వాలనే ఆయన వైపు తిరుగమంటున్నాడు యెషయా భక్తుడు 55:7.

**ఆయన వైపు తిరిగితే క్షమించును :-**

దేవునివైపు తిరిగిన వారిని బహుగా క్షమించేవాడని యెషయా 55:7 వచనంలోనే చూడగలం. ఈ లోకములో పాపులను క్షమించే అధికారం మనుష్య కుమారుడుగా భూమ్మీద జన్మించిన యేసుక్రీస్తు పరిశుద్ధునికి మాత్రమే ఉన్నది. అందుకే ఈ లోకములో అనేకసార్లు తను తెలియజేశాడు - మనుష్యుడా, నీ పాపములు క్షమింపబడి యున్నవి లూకా 5:20

- నీ పాపములు క్షమింపబడియున్నవి. లూకా 7:48

- కూమారుడా ధైర్యముగా ఉండుము. నీ పాపములు క్షమింపబడియున్నవి. మత్తయి 9:2. ఇలా తను భూలోకములో పాపులను క్షమించుటకు తద్వారా వారికి పరలోక భాగ్యం కలిగించుటకే సిలువలో మరణకరమైన శ్రమలో కూడా తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము అని వేడుకున్నాడు. గనుగ ఆయన మాత్రమే మనుషుల పాపమును క్షమించు అధికారం గల దేవుడు. మీ పాపములు రక్తము వలె ఎఱ్ఱనివైనను, కెంపువలె ఎఱ్ఱనివైనను హిమమువలె, గొఱ్ఱె బొచ్చువలె తెల్లనివగును అని సెలవిస్తున్నాడు. నిజంగా ఈయన బహుగ క్షమించును. ఎంతటి ఘోర పాపులనైనా దరిజేర్చి వారి పాపపు జీవితాన్ని మార్చివేసి పరలోకమునకు వారసులనుగా చేస్తాడు. దేవుడు ఎందుకు బహుగా క్షమించాలి? దావీదు భక్తుడంటున్నాడు. నా పాపము బహు ఘోరమైనది. కీర్తన 25:11 మనుషుల పాపం బహుఘోరమైనది గనుక ఆయన క్షమాపణ కూడా మనమీద బహుగా ఉండాల్సిందే.

**ఆయన వైపు తిరిగితే (లేక) మనసు త్రిప్పుకుంటే అప్పుడు బ్రతుకుదురు (యెహేజేలు 18:32; యెషయా 55:3) :-**

దేవుని తట్టు తిరిగితే బ్రతుకుతారు అని అనుటలో ఎంతో ఆత్మీయ సత్యము ఇమిడి యున్నది. ప్రస్తుతము మనము బ్రతుకుట లేదా? అవును మనము శారీరకంగా బ్రతికియున్నను, ఎంతో సంతోషంగా లోకములో బ్రతుకుచున్ననూ ఎఫెసీ 2:1 లో గ్రహిస్తే మనము చచ్చినవారమని భక్తుడు తెలియజేస్తున్నాడు. అవును మనుషులందరూ ఆధ్యాత్మక జీవితంలో చచ్చిన స్థితిలో ఉండగా వారిని బ్రతికించుటకే క్రీస్తును లోకమునకు పంపించాడు. తండ్రియైన యెహోవా దేవుడు.

కాబట్టి ప్రియ చదువరీ! దేవుని తట్టు తిరిగితే, పశ్చాత్తాప పడి హృదయమును ఆయనకు అప్పగిస్తే అపుడు ఆయన మన తట్టు తిరుగుతాడు. తద్వారా దేవుడు తన జాలిని చూపించి ప్రేమతో క్షమించి ఇహమందు పరమందు నిత్యము బ్రతుకునట్లు తన కృపను నిరంతరముండు ఆయన కృపను మనకనుగ్రహిస్తాడు. అదే ఆయనకు సంతోషము. కాబట్టి లూకా సువార్త 15:7 వచనంలో మారు మనస్సు పొందు ఒక్క పాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును అని యేసు ప్రభువు చెప్పియున్నాడు. గనుక ప్రియ సోదరి, సోదరుడా! మనస్సు లోకము నుండి పాపము నుండి దేవుని తట్టు త్రిప్పుకో అప్పుడు సిలువ ప్రేమతో, కలువరి కృపతో దేవుడు నిన్ను తన బిడ్డగా చేసుకొంటాడు. నిత్యము బ్రతికిస్తాడు. చనిపోవుట చూడగా ఒక్కసారి బ్రతుకుట చూడగా యుగయుగములు దేవునికి స్తోత్రం. దేవుడు మిమ్ములను దీవించును గాక. ఆమేన్.


"యేసుక్రీస్తు అందరికి ప్రభువు" -బైబిల్

RNI APTEL/2006/17980 Postal Regd. No. VSP-142/07-09

యేసుక్రీస్తును ఆశ్చర్యకరరీతిలో జ్ఞానయుక్తంగా వివరిస్తూ తక్కువ సమయంలో ఎక్కువ ప్రాచుర్యం మరియు కేంద్రప్రభుత్వం, పోస్టల్ రిజిస్ట్రేషన్ పొందిన మొట్టమొదటి పక్షపత్రిక.

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY
CIRCULATED IN ANDHRA PRADESH

e-mail: christavanaadu1@yahoo.co.in
y_kanakaraju1@yahoo.co.in

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

1st Anniversary

ప్రియమైన దేవునివారలారా!

క్రైస్తవనాడు ఆధ్యాత్మిక సామాజిక పక్షపత్రిక ప్రారంభించబడి దిగ్విజయంగా మొదటి సంవత్సరం పూర్తిచేసుకోబోతుంది. కాబట్టి క్రీ॥శ॥ 2007 ఆగష్టు ద్వితీయార్థంలో తొలివార్షికోత్సవం సందర్భంగా క్రైస్తవనాడు ప్రత్యేకంగా రూపుదిద్దుకొంటుంది. క్రైస్తవనాడులో మీ ప్రకటనలేవైనా ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాలకు తెలుస్తాయి. ఇదొక ప్రత్యేకతగా గుర్తించబడింది. ఈ ప్రత్యేక వార్షికోత్సవ సంచికను మల్టీకలర్‌లో రూపుదిద్దుటకు మీ వంతు సహకారాన్ని మేము కోరుతున్నాం. మీ "వాణిజ్య ప్రకటనలు" "సంఘాల చరిత్ర, కార్యక్రమాలు" "సంస్థలు, సేవాకార్యక్రమములు" "దేశసౌభాగ్యానికి దోహదపడే అంశాలు" "సంస్థల వివరాలు, అధిపతుల వ్యక్తిత్వ, నాయకత్వ ఆధిక్యతలు" మొదలగునవేవైనా మాతో పంచుకొని, తద్వారా అశేషాంధ్ర క్రైస్తవనాడు పాఠకులకు తెలియజేయాలనే మా అభిలాషను ఆశీర్వదించాలని ఆశిస్తున్నాము. మీరు ఇవ్వదలుచుకున్న వివరాల కొరకు మీ పిలుపుకై మేము వేచియున్నామని గుర్తుంచుకుంటారని నమ్ముతున్నాం. ఈ ప్రత్యేక సంచికలో సమకాలీన విషయాలతోబాటు, బైబిలునందు అనేక ఆశ్చర్యకర సంగతులు, అంశాలు వివరించబడతాయి. బైబిలుపై మీకున్న సందేహాలు తీర్చుకొనుటకు సమయం తక్కువ వుంది. కాబట్టి మీకున్నటువంటి సందేహాలను మాకు వ్రాసి తగు జవాబు ప్రత్యేక సంచికలో పొందగలరు. ఆసక్తిగలవారు వెంటనే వ్రాయండి. యేసుక్రీస్తు కృప, దేవుని ప్రేమ, పరిశుద్ధాత్మ సహవాసం మనందరికిని తోడైయుండును గాక!

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమపరచబడు నిమిత్తమును... మా కొరకు ప్రార్థించుడి -బైబిల్

సంప్రదించండి : 17-108, సంజయ్‌గాంధీ కాలనీ, దుర్గాగుడి వెనుక
హనుమంతవాక జంక్షన్, విశాఖపట్నం - 53040
9849134647, 9393121588, 9866113513

చదవండి! చదివించండి!! సహకరించండి!!!


**గమనిక**

✶ గుర్తువున్న వచనాలు
పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.


# KSM

**MARRIAGE BUREAU**





**TRAVELS**
(Abroad Services)



గల్ఫ్‌లో... ఉద్యోగావకాశాలు

D.No. 40-56-1, Sanjeevayya Colony, Near Logos Church, NH-5 Road, Waltair R.S., Visakhapatnam, A.P. **Phone : 0891 - 2520714, Cell :98850 73965**

## వరుడు కావలెను

వధువు - **తమిళ్ క్రిస్టియన్** చదువు - **ఇంటర్**
వయస్సు - **28** సం॥లు ఎత్తు - **5** అడుగులు
**క్రైస్తవ విశ్వాసి కావలెను**
**వివరములకు : ఫోన్ : 2781179**


**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

# మినిస్ట్రీలు

# చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

ధారావాహికం-10

- ఎడిటర్

విశ్వవ్యాప్తంగా అనేకులను తనకు సాక్షులుగా ఉన్నత స్థితిలో నుంచిన

విశాఖలో ఉన్న

## సెయింట్ ఆంథోనీ

ఉన్నత పాఠశాల

క్రీ॥శ॥1970-85లలో ప్రధానోపాధ్యాయులు మరియు కరస్పాండెంట్‌గానున్న

## ఫాదర్ జోజిబాబు సేవలు ఎంతో శ్లాఘనీయం!!


### మరచిపోలేని పూర్వ విద్యార్థులు-మరువరాని ఆ దినాలు

(గత సంచిక తరువాయి...)

ఫాదర్ జోజిబాబు నాడు ఎలాగున్నారో అదే రీతిలో నేటికిని ఉండి తనను పరామర్శించు వారిని దీవిస్తూ ప్రార్థిస్తుంటారు.

క్రీస్తు నందు భక్తి ప్రార్థనా జీవితమే ఆయన విజయ రహస్యమని ఆయనతో సంభా షించు వారికి ఇట్టే తెలుస్తుంది. ఎందరో బీద విద్యార్థులకు అన్నీ తానై చదివించిన ఆయన ప్రేమను ఎలా మరువగలరు ఆయన వల్ల లబ్ధిపొందినవారు. అటువంటివారిలో నేను ఒకడినైనం దుకు ఎంతో ఆనందిస్తుంటాను. నాలా ఎందరో విశాఖలో సాక్ష్యమిస్తుంటారు. అందులో నేను ఉన్నానని చెప్పుకొనుటకు ఎంతో సంతోషిస్తుంటాను. సెయింట్ ఆంథోని వంటి స్కూలును గూర్చి, ఉన్నత వ్యక్తిత్వం మూర్తీభవించిన ఫాదర్ జోజిబాబు మరియు వారు అందించిన అనేక సహాయ సహకా రాలను గూర్చియు వ్రాయు భాగ్యా నిచ్చిన ప్రభువైన యేసుక్రీస్తు కృప ను ఏమని వర్ణింపగలను? ఆయన కు స్తుతులు చెల్లించుట తప్ప. క్రీస్తు సేవకులైన వారు తమ సేవను భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా చెయ్యాలని. ఇప్పటితరం వారు గుర్తించాలి. భవిష్యత్తు తరానికి గుర్తుగా మార్గ దర్శకులుగా వుండునట్లును జాగ్రత్త పడాలి. అందుకు ఒక నిదర్శనమే ఫాదర్ జోజిబాబు జీవితం.

జోజిబాబును ఎన్నితరాల వారు గుర్తించుకుంటూ ఘనపరుస్తున్నారో నేటి తరం సేవకులైన వారు ఆలోచించాలనే మా ఆలోచన. యేసుక్రీస్తు



ఫాదర్ జోజిబాబు మాజీ కరస్పాండెంట్ & ప్రధానోపాధ్యాయులు

మనకిచ్చిన కృపను విస్తరింప చెయ్యాలి అన్న విషయం మనం ఎల్లవేళలా గుర్తుం చుకోవాలి. మినిస్ట్రీలైన, సంస్థలైన, మిషనరీలైనా ఆవిధంగానే వర్ధిల్లాలి. మనం ఈలోకంలో ఒక మాదిరి వుంచి పోవాలి. అది అనేకులను ఆలోచింపజేయాలి. అప్పుడే మన బ్రతుకుకొక అర్థం పరమార్థం వుంటుంది. మనగూర్చి కనీసం ఎవరైనా ఆలోచించారంటే చాలు మన ఈజన్మ క్రీస్తుకొరకు ఫలించి నట్లేనని భావించవచ్చు. ఫాదర్ జోజిబాబు నేడు కూడా ప్రభువు సేవలో వున్నారు. భీమిలి నందు ప్రభువు సేవలో ఆనంది స్తున్నారు. ప్రభువు ఆయనను అన్నివిధాలా కాచికాపాడి నందుకు దేవునికి స్తోత్రములు.

జీవితంలో **69** వ సంవత్సరంలో కూడా ఎంతో ఆనందంగా ఉంటున్న ఆయన జీవితం ఎందరికో ఆదర్శం కావాలి. నా సమాధానమునే మీకిస్తున్నాను. లోకమిచ్చునట్లు కాదన్న "యేసుక్రీస్తుని పలుకు ఫాదర్ జోజిబాబులో నెరవేరిందనిపిస్తుంది. ఎందుకంటే ఆయన అప్పుడు ఇప్పుడు అదే సమాధానంతో ఉన్నట్లు కనబడుతున్నారు.

ఇంకెప్పటికైనా, ఏనాటికైనా ప్రభువిచ్చిన అదే సమాధానం పొందిన వారుగానే ఉంటారనుటలో మాకెటువంటి సందేహమును లేదు. ఎందుకంటే సదాకాలం తన వారితో తోడై వుంటానని ప్రభువిచ్చిన వాగ్దా నం ఎరిగినవారం కాబట్టి. అందరి జీవితాలలో కూడా అట్టి సమాధానం పొందుటకే ఇష్టపడు వారుగా ఉండాలి. మినిస్ట్రీల నాయకులు వారి సేవాపరిచర్యలు అట్టి సమాధానం పొందువాటిగానే ఉండాలనే ఆకాంక్షిస్తున్నాం!

జోజిబాబు తను ప్రధానోపాధ్యాయులుగా వచ్చిన తరువాత సెయింట్ ఆంథోనీ స్కూలు పేరుప్రతిష్టలు ఇనుమడించాయనుట అప్పటివారికి తెలిసిన సంగతే. పిల్లల్లో క్రమశిక్షణకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యతను గూర్చి విశాఖలో గల స్కూళ్ళ యాజమాన్యాలు ప్రత్యేకంగా తెలుసుకొనేవని చెప్తారు.

(వచ్చే సంచికలో..)

✶ తమ ఆస్తియే ప్రాపకమని తమ ధన విస్తారతను బట్టి పొగడు కొనువారికి నేనేల భయపడవలెను

## విదేశీయులు బోధకులుగా వచ్చు...

# క్రైస్తవ మహాసభలకు ఆటంకమా!

### విదేశీబోధకులను నిరోధించుటెంతవరకు న్యాయం... ఒక సమీక్ష

నేటి దినాల్లో మనలోనే ఎందరో బైబిలును చక్కగా బోధిం చువారున్నారని మనకు తెలుసు. లోకం దృష్టిలో వారు చిన్న పాస్టర్లే అవవచ్చు గాక! బైబిలును చెప్పుట లో అఖండులే అన్పించు వారిగా ఆంధ్రా అంతటా కనబడతారని తెలియనిదెవ్వరికి? అందువల్ల సభా నిర్వాహకులు విదేశీయులను తీసుకొచ్చుటలో గూఢార్థం ధనసంపాదనకేయని అనేక ప్రాంత కాపర్లు విశ్వాసులు బహిరంగంగానే చెబుతున్నారు. విదేశీ బోధకులు వచ్చి మనకు బోధింపరాదా? అట్లనరాదు ప్రభువైన యేసుక్రీస్తు చెప్పినట్లు సర్వలోకానికి 'వెళ్లి' సువార్త చేయుడి అనుమాటను గౌరవించుటే వారు చేస్తున్నది. అలా చెప్పిన ప్రభువే తదుపరి తన గ్రంథంలో ప్రభుత్వాలను, అధికారులను గౌరవించమన్నారు. అందును బట్టి మనమేమి చేసినను బైబిలుకు అనుకూలంగానే చేయాలి. భవిష్యత్తు ఎరిగిన దేవుడు వ్రాయించిన గ్రంథమే బైబిలు. భవిష్యత్తులో మానవ రాజ్య శాషనాలను ఎరిగిన ఆయన, వాటి ద్వారా తనను తను మహిమపరచుకొనుటకే ప్రతి విషయం ఆనాటి దినాలలో వ్రాయించి నేడు బైబిలుగా మనకిచ్చారు. బైబిలు అంత శ్రేష్టమైనదని గుర్తెరగాలి. ఆనాడు వ్రాసిన లేఖనాలైనను నేటికైనా ఏనాటికైనా ప్రపంచదేశాల రాజ్యాంగాలన్నింటిని తనలో నుండే ఉద్భవించాయోమోననే విధంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి మేధావిని ఆలోచింపజేయు గొప్ప గ్రంథమే బైబిలు.

బైబిలును సంపూర్ణంగా పాటించుటకు ఇష్టపడి ఆచరణలో చూపు ప్రతి క్రైస్తవులు భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా గౌరవించే వారిగా గుర్తించబడవచ్చని బైబిలు పండితులు చెప్తారు. కాబట్టి మన ఆలోచనలు ఆచరణలు బైబిలుకు అనుకూలంగా ఉన్నవా లేవా అని మనకై మనమే సరిచూసుకుంటే చాలు. మనకెవ్వరో వచ్చి బోధింపనవసరం లేదని గ్రహించుకుందాం.

చెడు స్నేహం మనుష్యుల్ని పతనానికి దారితీయిస్తుంది. దైవస్నేహం మనసును వికసింపజేసి ఆనందింపజేస్తుంది.

ఏది మంచో, ఏది చెడో మనం ఆలోచింపగలిగిన వారమే. అయినను చెడును ప్రక్కనబెట్టి దేవుని స్నేహం, ప్రేరణతో మన బ్రతుకుకాలం గడుపుట మనకు శ్రేయస్కరం కాదంటారా? బైబిలు కలిగిన క్రైస్తవుల ఆలోచనలు ఎల్లప్పుడును దేవుని కార్యాలను తెలుసుకొని ముగించుటయందే ఉండాలి. అప్పుడే దేవుడు మనకు తోడైఉండి నడిపిస్తాడు. లోకంలో అనేకులు చెప్పుకునేట్లు మినిస్ట్రీలవారు ఏపనిపాటు, ఉద్యోగం, వ్యాపారం మొదలగునవి వారుగాని వారి కుటుంబ సభ్యులు గాని ఎవరూచేయరు. దర్జాగా జీవితాన్ని వెలగబెట్టుటలో వీరికి ఎంతపెద్ద వ్యాపారవేత్తగాని, రాజకీయ నాయకుడుగాని సరిపోడని బహిరంగంగానే చర్చలు జరుగుతుంటాయి. వ్యాపారస్తులు తమ వ్యాపారంలో పోటీని తట్టుకొని ముందుండుటకు ఆలోచించుటకే సమయం సద్వినియోగం చేస్తారు. అప్పుడే ఆవ్యాపారం వర్ధిల్లుతుంది. తగినంత పెట్టుబడి పెట్టి అభివృద్ధి చేస్తారు. మరి మినిస్ట్రీలవారు ఏ పెట్టుబడితో జీవిస్తున్నారు? ఏ వ్యాపారాలతో తమ విలాసాలను నెరవేర్చుకుంటున్నారు? అనే ప్రశ్నలు ఆంధ్రా అంతటా విన్పిస్తుంటాయి. విదేశీ క్రీస్తు భక్తులు తమకున్న దాంట్లోనే ఇచ్చే సహాయం ఒకరకంగా చెప్పాలంటే "దానం" మాత్రమే వీరిని అన్ని విధాలా ఇచ్చుట దర్జాగా కాలం గడుపుటకు ఉపయోగపడుతుందని లోకం కోడై కూస్తోంది. ఇన్ని విధాలా లోకస్థులచే, విశ్వాసులచే అనిపించుకుంటే వీరు క్రీస్తు కొరకు చేయుమేలు ఏంటి? అనిపించక మానదు ఎవ్వరికైనా. ప్రభువు జ్ఞానయుక్తంగా తన సువార్త చెయ్యాలని మనకాజ్ఞా పించారు. మన క్రియలను దినదినం సరిచూసుకుంటూ సరిచేసుకుంటూ లోకస్థులను మన ప్రభువైన యేసుక్రీస్తు కొరకు ఆలోచింపజేసేవిధంగా కనబర్చు కోవాలి. ఎక్కడ దొరికితే అక్కడకు తిరుగుతూ దండుకుంటూ అనేక ప్రాంతాల్లో సేవంటూ చెప్పు కల్లబొల్లి కబుర్లకు కాలం చెల్లిందని గుర్తుంచుకోవాలని నేటి దినాల్లో ఒక వాదన బలంగా వినబడుతోంది. ప్రాంతాలు రాష్ట్రాలు, దేశాలు పట్టి తిరుగుట దండుకొనుటకే అనే ప్రచారం నిజం చేయు వారిగా క్రైస్తవులుండరాదు. అదెంతమాత్రం క్రీస్తుకు ఆమోద యోగ్యం కాదు. ప్రభువు నడపాలి మనం నడవాలి. ప్రభు నడిపింపును అడ్డుకొన సమర్థులు ఈ లోకాన ఎవ్వరుంటారు? ఆలోచించండి. ఈ లోకస్థులు అడ్డారంటే ఆ నడిపింపు ప్రభువుది కాదని స్పష్టంగా ప్రతి క్రైస్తవునికి తెలుస్తుంది. వెంటనే మనల్ని మనం తగ్గించుకొని ప్రభువు నడిపింపు ఎలా ఉంటే అలా వెళ్ళాలి. అంతేకాని మూర్ఖంగా మన ఆలోచనలే నిజమని ముందుకెళ్తే బోల్తాపడి నలుగురిలో నవ్వులపాలగుట తప్పదని గుర్తెరగాలి. మనల్ని దేవుడు తలగానే ఉంచుతానన్నాడు తోకగా కాదని గుర్తుంచుకోవాలి. ధనం పెరిగిన వారిలో అనేకులు తమ నడిపింపు తప్పు త్రోవకు మళ్ళిందేమోననే విషయం సరిచూసుకొనుటకు ఇష్టపడని వారుగానే ఉంటారని, తాము చేసిందే ప్రభువు కిష్టమని తలస్తారని అహంభావంతో కూడిన అభిప్రాయాలు కలిగి ఉంటారని వారి దగ్గరున్న వారే సాక్ష్యమిస్తుం టారు. ఈ లోకాన ఇంకా ప్రభువుసేవ విస్తరిస్తుందంటే కారణం అనేక ప్రాంతాల్లో నిస్వార్ధంగా ప్రభువు కొరకు పనిచేయు మినిస్ట్రీలు, సేవకులున్నందువలనే. అటువంటి వారి వలన సేవకులకు గౌరవం, మినిస్ట్రీలంటే ప్రజల్లో సదభిప్రాయం కలుగుతుంది. ప్రభువు తగు సహాయ సహకారాలు నిస్వార్ధ మినిస్ట్రీలకు, సేవకులకు దయ చేయాలని ప్రార్థించుట మన కర్తవ్యంగా భావించి ప్రార్థిద్దాం.

క్రైస్తవు లంటే క్రీస్తు ప్రేమను ఆయన చేసిన లోక రక్షణను తమ బ్రతుకు లలో చూపిస్తూ వాటిని లోకానికి తెలియజేయువారని నిరూపిద్దాం!-ఆమెన్.

RNI APTEL/2006/17980



# అత్తిలి, తెనాలిల్లో దైవసేవకుల సదస్సు

## ఆకివీడు దరి చినతాడినాడలో మందిర ప్రతిష్ట ఘనంగా జరిపిన

# బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ మరియు యుపిఎఫ్ గ్రేటర్ విశాఖ



నిర్వాహకులు దాసి నెహ్రూతో....

### దైవసేవకుల సదస్సులలో బిషప్ డా॥ కె.జాన్‌పీటర్

**యుపిఎఫ్ ఫౌండర్ & డైరెక్టర్, గ్రేటర్ విశాఖ**

దాసి నెహ్రూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన దైవసేవకుల సదస్సు ఈ మధ్యకాలంలో ఆంధ్రాలో ఇంతమంది దైవసేవకులు కూడుకున్న దాఖలాలు లేవని చెప్పుకుంటున్న సదస్సుగా పేరుగాంచింది. అందరిని సంతోష పరిచేవిధంగా తగు ఏర్పాట్లు చేసిన దాసి నెహ్రూ అభినందనీయులని ప్రశంసలు పొందారు. సేవకులెంత ఉన్నతులో లోకాన అని వివరించిన బిషప్ డా॥కె. జాన్‌పీటర్‌ను మరువలేమని చెప్పుకుంటూ ఆయన సహవాసం తమకు ఎప్పటికిని కావాలని కోరుకుంటూ నిష్క్రమించిన సేవకులు. బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ లాంటి వాళ్ళు ఉంటారంటే నమ్మేవాళ్ళం కాదని ఇప్పుడు దేవుడే ఆయనను ప్రత్యక్షంగా మా ప్రాంతానికి పంపిచూపారని సంతోషంగా చెప్పుకున్నారు సేవకులు.

*(సంపూర్తి వివరాలు మునుపటి సంచికలో ప్రచురితమైనవి)*




అధిక సంఖ్యలో హాజరైన దైవసేవకులు

## ఆకివీడు దరి చినతాడినాడలో సి.బి.యం సెంటినరీ బాప్టిస్ట్ చర్చిని ప్రతిష్టించిన

### "క్రీస్తు అపోస్తలుడు" "అభినవ సెయింట్ ఫ్రాన్సిస్" బిషప్ డా॥ కె. జాన్‌పీటర్

ఆకివీడు : 2007 ఏప్రిల్ 30వ తేదీన ఆకివీడుదరి తాడినాడలో సిబియం సెంటినరీ బాప్టిస్ట్ చర్చిని బిషప్ డా॥కె.జాన్‌పీటర్ ప్రారంభించారు. ఎవ్వరూహించని రీతిలో పాలరాతి ఫ్లోరింగుతో మారుమూల ప్రాంతంలో అటువంటి చర్చి నిర్మింపజేసిన చర్చి కమిటీవారు ఎంతైనా అభినందనీయులు. ఆకమిటీని నడిపించుటలో క్యుయం. బి. చర్చి (విశాఖ) పాస్టరైన జి. ఐజయా పాత్ర ఎన్నదగినది. విశాఖ లోను, ఆంధ్రా అంతటను ఆయనకున్న పరిచయాలే చర్చి అంతపెద్దగా సుందరంగా రూపు దిద్దుకొనుటకు కారణమని నాడున్న వారందరు ప్రశంసలు కురిపించారు. అత్యద్భుతంగా కట్టబడిన చర్చిని ప్రారంభించుటకు వారు ఎన్నుకున్న బిషప్ డా॥కె.జాన్‌పీటర్ అన్ని విధాలా సమర్థులని ఆయన ప్రసంగం విన్నవారు చెప్తూ సంతోషించారు. ఇందుకు ఐజయా కృషి స్పష్టంగా కనబడుతుంది. ప్రసంగానంతరం ఐజయా పరిశోధించి వ్రాసిన సావనీరును జాన్‌పీటర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. బిషప్ డా॥కె.జాన్‌పీటర్‌కు ఈమందిర ప్రతిష్ట తరువాత మరి రెండు బిరుదులు 1. క్రీస్తు అపోస్తలుడుగా 2. అభినవ సెయింట్ ఫ్రాన్సిస్ అలంకార ప్రాయంగా చేరాయి. జాన్‌పీటర్‌ను వర్ణిస్తూ సావనీరునందు చివరి పేజీలో వ్రాసిన "సన్మాన సుమాంజలి" లో ఐజయా రచనా మెలకువలన్నీ ప్రస్ఫుటంగా కనబడ్డు న్నాయని సావనీరు తయారీలో ఐజయా కృతకృత్యులయ్యారని ప్రసంశలు వినబడ్డాయి. చర్చి, సావనీరు, ఏర్పాట్లు ఎంతఘనమో ప్రతిష్టించుటకు విచ్చేసిన బిషప్ డా॥కె.జాన్‌పీటర్‌ను ఆప్రాంతానికి తీసుకు రాగలుగుట అంతకంటే ఘనంగా ఆ ఊరివారు, కూడిన కాపర్లు చర్చించుకున్నారు. ఎందుకంటే ఇప్పటికే ఆయన అనేక మందిరాలను



సెంటినరీ బాప్టిస్ట్ చర్చి చినతాడినాడ


నిర్మించి ప్రతిష్టించారని అందువల్లే వారు మాత్రమే తగిన వారని మేంభావిస్తున్నామని కమిటీవారు చెప్పుట ఎంతో ఆనందాన్నిచ్చిందని కూడిన వారందరూ అభిప్రాయపడ్డారు. రాబోవుకాలంలో బిషప్ డా॥కె. జాన్‌పీటర్ క్రీస్తు సేవలో మరింతగానో వెలగాలని ప్రార్థించవలసిన అవసరత ప్రతి క్రైస్తవులపైనా ఉందని భావించి ప్రార్థిద్దాం!

**కొనమెరుపు:** అదే రోజు సాయంత్రం "సిద్ధాపురం" ఆకివీడుదరి బహిరంగ సభలోను బిషప్ డా॥కె. జాన్‌పీటర్ ప్రసంగించారు. లోపలప్రాంతం పల్లెటూరైననూ ఆ ప్రాంత కాపరైన చార్లెస్ చేసిన ఏర్పాట్లు చూడచక్కగా అమరాయి. చిన్నా పెద్దా ప్రాంత తారతమ్యం లేకుండా క్రీస్తు ను ప్రకటించుటకు నేను న్నాననే క్రైస్తవులు బిషప్ డా॥ కె.జాన్‌పీటర్‌ను ఆ ఊరివారందరును తలచుకొంటూ అభినందించారు. ప్రభువును బహుఘనంగా ఆ సభలో మహిమ పరచారు.




సిద్ధాపురం బహిరంగ సభ

## తెనాలిలో...



Bishop Dr. K.John Peter
Founder & Director
U.P.F., Vizag

పాస్టర్ ప్రకాశరావు దంపతుల ఆధ్వర్యంలో తణుకు నందు మూల్పూరు గ్రామంలో చర్చికి శంకుస్థాపన మరియు సేవకుల సదస్సు ఉదయకాల మందును, సాయంత్రం సభను దిగ్విజయంగా నిర్వర్తించిన విశాఖ యుపిఎఫ్. చర్చికి పునాదిరాయి వేయుటకు విచ్చేసి సభలను జరిగించిన బిషప్ డా॥కె. జాన్‌పీటర్‌ను ఆ గ్రామస్థులు మరువలేరు. వారు ఆయనను గూర్చి విన్నారేకాని





ఆయన క్రియలను ఆనాడు ప్రత్యక్షంగా చూసి దేవుని మహిమ పరచారు. మారుమూల పల్లెకు సహా వచ్చి ఆయన దేవుని కార్యాలు చేయుటకు ఇష్టపడే విధానం అక్కడెందరినో ఆకట్టుకుంది. ఆయనను చూచుటకు పరిసర ప్రాంతాల వాసులు తండోతండాలుగా వచ్చారు. అంతటి ఘనకార్యాలు దేవునికై చేయు డా॥ కె. జాన్‌పీటర్ ఇంత సింపుల్‌గా ఉంటారా అని ఒకరితో ఒకరు చర్చించుకోవడం అక్కడ విశేషం. ఆయన కూడా తన ప్రసంగంలో ఆనాడు అదే బోధించారు. సేవకులెంత వారైననూ క్రీస్తులో తగ్గించుకొని, ప్రేమచూపుటలో పెద్దవారిగా ఉండాలని హితవుపలికారు.



Printed & Published and Edited, Owned by Y. Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam - 40, Andhrapradesh, Ph : 9849134647, E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Off-set printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam -20